# సౌత్‌జోన్ వాలీబాల్ జట్టు ఎంపిక



జట్టుతో రిజిస్ట్రార్ డాక్టర్ కేవీఆర్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సౌత్ జోన్ వాలీబాల్ పురుషుల జట్టును గురువారం వర్సిటీ అధికారులు ఎంపిక చేశారు. వివిధ కళాశాలల నుంచి 120 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో ప్రతిభ చూపిన వారిని తుది జట్టులోకి తీసుకున్నారు. వారిని రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు అభినందించారు. వచ్చే నెల 10 నుంచి 14 వరకు ఆంధ్రప్రదేశ్ కాకినాడ జేఎన్‌టీయూలో జరగనున్న సౌత్‌జోన్ వాలీబాల్ అంతర విశ్వ విద్యాలయాల టోర్నమెంట్‌లో ఈ జట్టు పాల్గొంటుంది. వర్సిటీ క్రీడా కార్యదర్శి దిలీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.